క్లుప్తంగా

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సాయం



నగదును అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

ఆదోని అర్బన్: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో కాంట్రాక్ట్ వర్కర్‌గా పనిచేస్తున్న ఈరన్న అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి తన స్వగృహంలో బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈరన్న కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



గోనెగండ్లలో కరపత్రాలు విడుదల చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

గోనెగండ్ల : ఈనెల 12, 13 తేదీలలో ఆదోని పట్టణంలో జరిగే ఏఐఎస్ఎఫ్ జిల్లా 30వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షుడు మునిస్వామి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక జూనియర్ కళాశాలలో మహాసభలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఎన్డీఏ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. విద్యా ప్రైవేట్, కార్పొరేట్ కాషాయీకరణకు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా విద్యార్థి లోకం ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. మహా సభలకు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు, కార్యదర్శి ప్రభాకర్, జలీల్, బడేషావలి, దావూద్ తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీత ఆచరణతో ఉన్నతి

ఆదోని సెంట్రల్: భగవద్గీతను ఆచరిస్తే ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి చేరుకోగలమని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ×మానవులందరికీ భగవద్గీత ఉచిత పుస్తక ప్రసాద వితరణ≤ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పార్థసారథి, శ్రీ గురుసిద్ధదేవర మఠం పీఠాధిపతులు దత్తదేవర స్వామీజీ పాల్గొని విద్యార్థులకు భగవద్గీత పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు వి.శ్రీనివాసరెడ్డి, ఎస్.బమిరెడ్డి, విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బసవన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుడికి ప్రోత్సాహం

ఆదోని సెంట్రల్: మండలంలోని పెద్దహరివాణం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థి బోయ తలారి గర్జప్ప ఇటీవల ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో మూడో స్థానం సాధించాడు. దీంతో మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని నర్సింగాపూర్‌లో జరగనున్న జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు మన రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యాడు. ఈ మేరకు బుధవారం స్థానిక పాఠశాలలో విద్యార్థికి వాల్మీకి ఉద్యోగుల సంఘం నాయకులు రూ.5 వేలు నగదు ప్రోత్సాహకం అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నరసయ్య, లక్ష్మీకాంత్, సత్యన్న, రమేష్‌నాయుడు, సుధాకర్‌బాబు, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఉరుకుంద విద్యార్థులు



విద్యార్థులతో ఉపాధ్యాయ బృందం

కౌతాళం: మండల పరిధిలోని ఉరుకుంద జెడ్పీ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు, ఇన్‌చార్జ్ హెచ్ఎం ఈరన్న తెలిపారు. మంగళవారం కర్నూలులో జరిగిన జిల్లా స్థాయి బేస్‌బాల్ పోటీల్లో తమ విద్యార్థులు ఆరుగురు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారన్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన 10వ తరగతికి చెందిన ఓంకార్, లలిత, 9వ తరగతి హైమవతి, శ్రావణి, 7, 8వ తరగతుల విద్యార్థులు మహాలక్ష్మి, వీరేంద్రలను బుధవారం ఉపాధ్యాయులు సత్కరించారు.

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

కౌతాళం: మండల కేంద్రమైన కౌతాళంలో పారిశుద్ధ్య పనులను గ్రామ సర్పంచ్ పాల్‌దినకర్ ఆధ్వర్యంలో ముమ్మరంగా చేపట్టారు. ఆదోని-కౌతాళం ఆర్అండ్‌బీ ప్రధాన రహదారిలో పేరుకుని పోయిన చెత్తచెదారాన్ని బుధవారం ట్రాక్టర్ సహాయంతో తొలగించి ఆయా ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లారు.



మార్లబండ ఆంజనేయ స్వామికి వెళ్లే రహదారిలో కోతకు గురైన రోడ్డు





సజ్జలగుడ్డంకు వెళ్లే రోడ్డులో ప్రమాదకరంగా మారి కల్వర్టు

- ప్రమాదకరంగా సజ్జలగుడ్డం రోడ్డు
- కోతకు గురైన కల్వర్టు, రహదారి
- పట్టించుకోని అధికారులు

దేవుడే కాపాడాలి

కోసిగి: మండల పరిధిలోని సజ్జలగుడ్డం గ్రామానికి వెళ్లే మెయిన్ రోడ్డు కల్వర్టు వద్ద మట్టి కొట్టుకుపోయి ప్రమాదకరంగా మారింది. అదేవిధంగా గ్రామ ప్రజల ఆరాధ్య దైవం శ్రీ మార్లబండ ఆంజనేయ స్వామి దేవాలయానికి వెళ్లే రహదారి కూడా కోతకు గురై ప్రమాదకరంగా మారింది. గ్రామంలోని మెయిన్ రోడ్డు నుంచి దేవాలయానికి వెళ్లే రహదారిలో ఈ ఏడాది కురిసిన వర్షాలకు కల్వర్టు, కాలువ మట్టి కొట్టుకుపోయి రోడ్డు కోతకు గురైంది. ఆ రోడ్డు వెంట ఆలయంతో పాటు రైతులు పొలాలకు వెళ్తుంటారు. మెయిన్ రోడ్డుపై నిత్యం రోజు వారీగా ప్రజలు, రైతులు, కూలీలు అత్యధిక సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రాత్రిళ్లు అదమరిచి ప్రయాణిస్తే ప్రమాదానికి గురికావాల్సి వస్తోంది. డిసెంబర్ 15వ తేదీన మార్లబండ ఆంజనేయ స్వామి రథోత్సవం నిర్వహించనున్నారు. ఉత్సవానికి భక్తులు అత్యధిక సంఖ్యలో తరలి రానున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు రాకపోకలకు అంతరాయం, ప్రమాదం జరుగకుండా రోడ్డుకు మరమ్మతులు చేయించాలని గ్రామ ప్రజలు కోరారు. రోడ్డుకు తాత్కాలికంగా మట్టి వేసి వదిలేస్తే ఏడాది తిరగకుండానే కోతకు గురవుతోందని, అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రాంతంలో సజ్జలగుడ్డంకు వెళ్లే మెయిన్ రోడ్డు కల్వర్టు వద్ద మట్టి కొట్టుకుపోయిన ప్రమాదకరంగా మారింది. ప్రయాణికులు ప్రమాదంకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

పెద్దనేలటూర్‌లో ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్

గోనెగండ్ల : మండల పరిధిలోని పెద్దనేలటూర్ గ్రామంలో ఈనెల 10 నుంచి ఓపెన్ క్రికెట్ (టెన్నిస్ బాల్) టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బుధవారం తెలిపారు. గ్రామంలో ఈనెల 20న ఈశ్వర ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠను పురస్కరించుకొని ఈ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి గల వారు రూ.500 ఎంట్రీ ఫీజు ఈ నెల 9వ తేదీ లోపు చెల్లించి టీమ్ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 9963489290, 8886137061 నంబర్లను సంప్రదించాలన్నారు.

పోరాటాలతోనే పేదల సమస్యలకు విముక్తి

ఎమ్మిగనూరుటౌన్: పోరాటాలతోనే పేదల సమస్యలకు విముక్తి లభిస్తుందని భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఏసేపు, ఐఎఫ్‌టీయూ నాయకులు హనీఫ్ అన్నారు.ఈనెల 16న ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల రోడ్డులోని అంబేడ్కర్ భవన్‌లో నిర్వహించనున్న చంద్రపుల్లారెడ్డి వర్ధంతి సభ పోస్టర్లను బుధవారం పట్టణంలో ఆయా సంఘాల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ పేదలు, కర్షక,కార్మిక వర్గాల కోసం పోరాటం చేసిన అమరవీరులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. వర్ధంతి సభకు అన్ని వర్గాలు పెద్ద ఎత్తునా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు దావీదు, ప్రభుదాస్, రామన్న, లక్ష్మన్న గౌడ్, నవీన్, శాంతిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఈరన్నస్వామి సన్నిధిలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి



ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న అర్చకులు

కౌతాళం: ఉరుకుంద ఈరన్నస్వామిని బుధవారం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు, సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికి పూజలు చేయించారు. ఎమ్మెల్యేలకు ఆలయ ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు ఈరప్పస్వామి, మహదేవస్వామిలు శాలువకప్పి, పూలమాలతో సన్మానించారు. అనంతరం బుడుములదొడ్డి, పులిగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. మండల కన్వీనర్ ప్రహ్లాదాచారి, వైస్ ఎంపీపీ బుజ్జీస్వామి, కౌతాళం సర్పంచ్ పాల్‌దినకర్, వైస్ సర్పంచ్ తిక్కయ్య, నాయకులు తాహెర్, రామాంజి, వడ్డెరాము, ఇద్రూస్, ఆంజి పాల్గొన్నారు.

కమీషన్ల కోసం ప్రైవేటు ఆసుపత్రులకు పంపుతారా?



సమావేశంలో డాక్టర్ అభిరూప్‌ను నిలదీస్తున్న మండల సభ్యులు

కోసిగి: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేసే వైద్యాధికారులు మండల సర్వసభ్య సమావేశానికి హాజరు కాక కింది స్థాయి సిబ్బందిని పంపించడంపై ఎంపీటీసీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఈరన్న అధ్యక్షతన, ఎంపీడీఓ పి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ.. గ్రామాల్లో పనిచేసే ఆశావర్కర్లు ప్రసవం నిమిత్తం వచ్చిన గర్భిణులను స్కానింగ్ అంటూ ఆదోని ప్రైవేట్ హాస్పిటల్‌కు పంపించి కమీషన్‌లు లాగేస్తున్నారని మండి పడ్డారు. ప్రభుత్వ హాస్పిటల్‌కు పంపించాలని సూచించారు. ముందుగా ఆసుపత్రి నుంచి ఎంపీహెచ్ఈఓ శ్రీనివాసులు సభకు హాజరు కాగా సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో వెంటనే డాక్టర్ అభిరూప్ అక్కడకు చేరుకున్నారు. దీంతో సమావేశానికి ఎందుకు రావడంలేదని ఆయనను నిలదీశారు. వసూళ్లకు పాల్పడుతున్న ఆశావర్కర్ల పై చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కోసిగి మండలం నుంచి అత్యధికంగా వలసలు వెళ్లతున్నారని, గ్రామంలోనే ఉంటూ ఉపాధి పనులు చేసుకోవాలని ఏపీఓ చంద్రశేఖర్ సూచించారు. నేల కోసిగి గ్రామంలో అంగన్‌వాడీ కార్యకర్త వారంలో సోమవారం మాత్రమే అందుబాటు ఉంటారని, మిగిలిన రోజుల్లో కేంద్రం బంద్ ఉంటుందని సభ్యులు ఆరోపించారు. ఆమెపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి రాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ తిమ్మరాజు, ఏపీఎం సత్యమ్మ, ఐసీడీఎస్ సూపర్ వైజర్ కాత్యాయని తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పైకం వెంటనే ఇచ్చేందుకు అభ్యంతరం లేదు



మాట్లాడుతున్న చంద్రకాంత్‌రెడ్డి

ఆదోని అర్బన్: దిగుబడులను కొనుగోలు చేసిన వ్యాపారులు వెంటనే పైకం చెల్లిస్తే రైతులకు ఇచ్చేందుకు కమీషన్ ఏజెంట్లకు అభ్యంతరం లేదని వైఎస్సార్‌సీపీ పట్టణ గౌరవాధ్యక్షుడు, కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ద్వారకా ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మంగళవారం వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎమ్మెల్యే పర్యటించి, కమీషన్ ఏజెంట్లు రైతులను దోపిడీ చేస్తున్నారని అనడం బాధాకరమన్నారు. తమ ఏజెంట్లకు గత వ్యాపారుల నుంచి దాదాపు రూ.35 కోట్ల నుంచి రూ.45 కోట్ల వరకు బకాయిలు రావాల్సి ఉందన్నారు. తాము ఆస్తులు బ్యాంకుల్లో పెట్టి, వడీలకు తెచ్చి రైతులకు పైకం చెల్లిస్తున్నామన్నారు. రైతులకు పంట నష్టం వచ్చినా, వ్యాపారులకు నష్టం వచ్చినా ఏజెంట్లే నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే తమకు సహకరించి పత్తి, వేరుశనగకాయల వ్యాపారులను, కమీషన్ ఏజెంట్లను ఒకచోట కూర్చోబెట్టి సమస్యను పరిష్కరించాలన్నారు. సమావేశంలో అసోసియేషన్ కార్యదర్శి వీరభద్రగౌడ్, సభ్యులు పాల్గొన్నారు.

నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి

ఆదోని రూరల్: కాటి కాపరులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని కాటికాపరుల, గుంతలు తీసే బేగరుల సంఘం(కేజీబీఎస్) జిల్లా అధ్యక్షుడు బి.తిక్కప్ప, పట్టణ కార్యదర్శి యువరాజు డిమాండ్ చేశారు. బుధవారం ఆదోని పట్టణంలోని 18వ వార్డు సచివాలయంలో సచివాలయ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ శ్మశానంలో వృత్తిని నిర్వహించే కాటికాపరులు, గుంతలు తీసేవారు, బేగారులు, ఏట్లోళ్లు, సల్వాదులుగా పిలవబడే వారందరినీ వృత్తిదారులుగా గుర్తించాలన్నారు. ఉచిత ఆరోగ్య బీమా, ప్రమాదబీమా కల్పించాలన్నారు. కార్యక్రమంలో కాటికాపరులు వినోద్‌కుమార్, చంద్రశేఖర్, హనుమంతు, ఉదయ్, నరేంద్ర, నేతాజీ పాల్గొన్నారు.



సచివాలయ అధికారికి వినతి పత్రం అందజేస్తున్న బేగరుల సంఘం నాయకులు

పారిశుద్ధ్య కార్మికుల సేవలు భేష్



పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫాం క్లాత్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే

ఆదోని టౌన్: విజయవాడ వరద బాధితులకు ఆదోని నుంచి వెళ్లిన పారిశుద్ధ్య కార్మికులు అందించిన సేవలు భేష్ అని ఎమ్మెల్యే డా.పార్థసారథి అన్నారు. వరద సమయంలో సేవలందించిన పారిశుద్ధ్య కార్మికులకు బుధవారం మున్సిపల్ కౌన్సిల్‌హాల్‌లో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ.. వరద బాధిత ప్రజలకు సమయానికి సహాయ సహకారాలు అందించారని, అంకితభావంతో పనులు చేస్తూ మన్ననలు పొందారన్నారు. ఆదోని నుంచి రెండు విడతల్లో వంద మంది పారిశుద్ధ్య కార్మికులు విజయవాడకు సేవలందించారని చెప్పారు. అనంతరం కమిషనర్ ఎం.కృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేతో పాటు చైర్‌పర్సన్ బోయ శాంత, వైస్ చైర్మన్ నరసింహులు, అసిస్టెంట్ కమిషనర్ అనుపమ కార్మికులకు రెండు జతల యూనిఫాం క్లాత్ పంపిణీ చేశారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

కోసిగి: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేసే ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగభద్రత కల్పించి, రాజకీయ ఒత్తిళ్లు ఆపాలని కోసిగి మండల ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం నాయకులు లోకారెడ్డి, విశ్వనాథ్ కోరారు. బుధవారం కోసిగి మండల పరిషత్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ఫీల్డ్ అసిస్టెంట్లు ధర్నా చేపట్టారు. వారు మాట్లాడుతూ రాజకీయ ఒత్తిళ్లు కారణంగా అక్రమంగా తొలగింపులు, బెదిరింపులకు పాల్పడడం శోచనీయమన్నారు. అనంతరం వినతి పత్రాన్ని ఎంపీడీఓ పి.వెంకటేశ్వర్లకు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు రాముడు, వీరేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు కాశీమ్, మహబూబ్ బాషా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లపై రాజకీయ వేధింపులు ఆపాలి

నందవరం : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేసే ఫీల్డ్ అసిస్టెంట్లపై రాజకీయ వేధింపులు ఆపాలని ఫీల్డ్ అసిస్టెంట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఫీల్డ్ అసిస్టెంట్లు నిరసన చేపట్టారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ సౌజన్యకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఫీల్డ్ అసిస్టెంట్లు అందజేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ నాయకులు అర్జునుడు, కృష్ణ, చిన్న ఈరన్న గౌడ్, సోమశేఖర్, శివ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీఓ పి. వెంకటేశ్వర్లకు వినతి పత్రం అందజేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్స్

పంటల బీమా చేయించుకోవాలి

గోనెగండ్ల : రైతులు సాగు చేసిన పంటలకు బీమా చేయించుకోవాలని ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ, ఏఓ హేమలత సూచించారు. బుధవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో వారు మాట్లాడుతూ రబీలో సాగుచేసిన పంటలకు బీమా చేయించుకోవాలన్నారు. పప్పు శనగకు ఎకరాకు రూ.420, వరి పంటకు రూ.630, వేరుశనగకు రూ. 480, జొన్న రూ.480, ఉల్లి రూ.1350, టమాటకు ఎకరాకు రూ.1500 చొప్పున డిసెంబర్ 15 లోపు చెల్లించాలన్నారు.

రిటైర్డ్ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోరాదు

ఆదోని రూరల్: రైల్వేశాఖలో రిటైర్డ్ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోరాదని డీవైఎఫ్ఐ పట్టణాధ్యక్షుడు వీరేష్, పట్టణ ఉపాధ్యక్షుడు వెంకీ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు కోరారు. ఈ మేరకు బుధవారం ఆదోని రైల్వేస్టేషన్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ రైల్వేలో ఖాళీగా ఉన్న 2.89 లక్షల పోస్టులకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. భారతదేశంలో ప్రపంచంలో ఎక్కడా లేనంత యువశక్తి ఉన్నప్పటికీ ఉపాధి కల్పనలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందన్నారు. కార్యక్రమంలో నాయకులు మోహన్, నవీన్, వీరేష్, నాగరాజ్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థి చిన్నను అభినందిస్తున్న కందుకూరు ఉపాధ్యాయ బృందం

కోసిగి: మండల పరిధిలోని కందుకూరు జిల్లా ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న హరిజన చిన్న అనే విద్యార్థి అండర్-14 రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం వెంగమ్మ, వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు తెలిపారు. కర్నూలు అవుట్ డోర్ స్టేడియంలో జరిగిన స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల అండర్-14 సెలక్షన్ పోటీల్లో ప్రతిభ కనబరడంతో రాష్ట్రస్థాకి ఎంపిక చేశారన్నారు. ఈనెల 25 నుంచి 29వ తేది వరకు కోనసీమ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలలో పాల్గొంటాడని తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఉపాధ్యాయులు ప్రభాకర్, నూర్జహాన్, పద్మావతి, శ్రావణి, ఆశాపర్వీన్, వెంకటసుబ్బమ్మ, సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ప్రజాపోరు'ను విజయవంతం చేయండి

ఆదోని రూరల్: అధిక ధరలు, విద్యుత్ ట్రూ అప్ చార్జీల రద్దు, సూపర్ సిక్స్ పథకాల అమలు కోసం ఈనెల 8 నుంచి 14వ తేదీ వరకు చేపట్టే ప్రజాపోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వాలు నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి సామాన్య ప్రజలపై మోయలేని భారం మోపాయన్నారు. దేశంలో మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ ప్రజల మధ్య చిచ్చు పెట్టడానికి ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉన్నాయన్నారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి కె.లింగన్న, కార్యదర్శివర్గ సభ్యులు డి.రామాంజనేయులు, మండల కమిటీ సభ్యులు జె.రామాంజనేయులు, పి.బాషా తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్య గణనపై శిక్షణ

ఎమ్మిగనూరుటౌన్/పెద్దకడబూరు: ఎమ్మిగనూరు మున్సిపల్ సమావేశ భవనంలో బుధవారం కమిషనర్ గంగిరెడ్డి ఆధ్వర్యంలో వార్డు సచివాలయ సెక్రటరీలకు నైపుణ్య గణనపై మాస్టర్ ట్రినర్లు శ్రీనివాసులు, హంపిరెడ్డి, పెద్దకడబూరు మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ జయరాముడు ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి అధికారులు సీబీ హరిబాబు, ఎస్ శ్రీనివాసులు శిక్షణ ఇచ్చారు.సచివాలయ ఉద్యోగులు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేయవలసి వుంటుందని ట్రినర్లు తెలిపారు. ప్రజల విద్య, ఉపాధి, నైపుణ్యాలు తదితర అంశాలను సేకరించి నమోదు చేయాలన్నారు.

సబ్సిడీపై వేరుశనగ విత్తనాలు

కోసిగి: మండలానికి రబీ సీజన్‌కు గానూ సబ్సిడీ వేరుశనగ విత్తనాలు 170 క్వింటాళ్లు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని ఏఓ రాజు బుధవారం తెలిపారు. మండలంలోని 16 రైతు సేవా కేంద్రాలలో విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. వేరుశనగ క్వింటా మార్కెట్ ధర రూ.9,600 కాగా సబ్సిడీ రూ.3,840 పోనూ రైతు రూ.5,760 చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన రైతులు తమ పట్టదారు పాసుపుస్తకం, ఆదార్ కార్డు, ఫోన్ నెంబర్ తీసుకుని సంబంధిత రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలన్నారు.

వలసలు నివారించండి

పెద్దకడబూరు : మండలంలో తక్షణమే ఉపాధి కూలీలను చేపట్టి వలసలను నివారించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తిక్కన్న, రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు పరమేష్ డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండలంలోని చిన్నతుంబళం, కల్లుకుంట, పెద్దకడబూరు గ్రామాలలోని సచివాలయాల ముందు బుధవారం ధర్నా చేపట్టి.. వినతిపత్రాలను సచివాలయ సిబ్బందికి సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, హనుమంతు, కమిటీ సభ్యులు పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

ఊర్లోనే పనులు కల్పిస్తాం



అవగాహన కల్పిస్తున్న ఏపీడీ లోకేశ్వర్

ఎవ్వరూ వలసలు పోరాదని ఉన్న ఊర్లోనే పనులు చేసుకుని కుటుంబ సభ్యులతో ఉండాలని ఏపీడీ లోకేశ్వర్ అన్నారు. వలసల నివారణకు మండల పరిధిలోని రంగాపురం, చిన్నకడబూరు, పెద్దకడబూరులో బుధవారం పర్యటించి కూలీలకు వలసలు వెళ్లరాదని అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో ఏపీఓ ఖాదర్, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే బీవీ

నందవరం : ముగతి నుంచి నాగలదిన్నెకు వెళ్లే ప్రధాన రహదారి మరమ్మతులకు ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి బుధవారం భూమిపూజ చేశారు. రోడ్డు మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే మండలంలోని పోనకలదిన్నె గ్రామంలో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. వివిధ అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు.

శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్. నం.: 72

(APMACS చట్టం, 1995 క్రింద నమోదైనది) RBI లైసెన్స్ నం: UBD, AP, 1671 P
#XIII/172, 173, ఫ్లవర్ బజార్, ఆదోని - 518 301, కర్నూలు జిల్లా, ఆం.ప్ర.

స్వాధీనతా ప్రకటన (లాంఛనప్రాయం మాత్రమే) రూల్ 8 (I)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ, శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, ఆదోని యొక్క అధీకృత అధికారియైన దిగువ సంతకందారు 31.08.2024 తేదీగల డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీతలు: 1) K. పార్వతి భర్త లేటు K. వీరభద్ర ఆచారి, 2) K. హరీష్ ఆచారి తండ్రి లేటు K. వీరభద్ర ఆచారి, 3) K. లావణ్య భర్త B. శ్రీనివాస ఆచారి, 4) K. లక్ష్మి భర్త B. శ్రీనివాసుల ఆచారి, డి.నం.25/601, హవన్నపేట్, ఆదోని, గ్యారంటార్: K. అనిల్ కుమార్ తండ్రి K. వేంగోపాల్, డి.నం.9/152, మరాఠ్‌వాడీ స్ట్రీట్, ఆదోని, Acct.No.: MTL: 200218610004578 వారిని నదరు నోటీసులో తెలిపిన విధంగా 31.08.2024 తేదీ వరకు మొత్తం రూ. 3,89,934/- (మూడు లక్షల ఎనభై తొమ్మిది వేల తొమ్మిది వందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే) (31.08.2024 నుండి ఛార్జ్ చేయబడు/ చెల్లించబడు వడ్డీ మరియు ఇతర ఛార్జీలు)లను నదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా కోరారు. 22.10.2024 తేదీనాటికి రూ.3,54,343/- (మూడు లక్షల యాభై నాలుగు వేల మూడు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే) డెబిట్ బ్యాలెన్స్‌గా ఉన్నాయి.

రుణగ్రహీత నదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, నదరు రూల్స్‌లోని రూల్‌తో చదువబడే నదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు 01 నవంబర్, 2024న వాస్తవ స్వాధీనం కాకుండా నామమాత్ర లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారని ముఖ్యంగా రుణగ్రహీతకు, గ్యారంటార్లకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

నదరు ఆస్తితో ఎలాంటి వ్యవహారములు జరుపరాదని మరియు నదరు ఆస్తితో జరిపే ఎలాంటి వ్యవహారములైనా రూ.3,54,343/- (మూడు లక్షల యాభై నాలుగు వేల మూడు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే) (01.11.2024 నుండి ఛార్జ్ చేయబడు/ చెల్లించబడు వడ్డీ మరియు ఇతర ఛార్జీలు) మొత్తం కొరకు శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, ఆదోని వారి ఛార్జికి లోబడి ఉంటాయని ముఖ్యంగా రుణగ్రహీతను మరియు గ్యారంటార్‌ను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

షెడ్యూల్-సి :: ఆస్తి వివరణ (సేల్ డీడ్ డాక్యుమెంట్ నం.2556 ఆఫ్ 1998)

కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు ఆదోని సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, ఆదోని, హవన్నపేట్, వెంగలాపురం, సర్వే నం.55/2, డి.నం.25/601 ఇంటి ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు: లక్ష్మన్న ఇల్లు, ఇం.నం.25/602, పశ్చిమం: జయలక్ష్మమ్మ ఇల్లు, ఉత్తరం: లేన్, దక్షిణం: M. చన్న బసయ్య ఇల్లు.

తేది: 01.11.2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: ఆదోని శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్

శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్. నం.: 72

(APMACS చట్టం, 1995 క్రింద నమోదైనది) RBI లైసెన్స్ నం: UBD, AP, 1671 P
#XIII/172, 173, ఫ్లవర్ బజార్, ఆదోని - 518 301, కర్నూలు జిల్లా, ఆం.ప్ర.

స్వాధీనతా ప్రకటన (లాంఛనప్రాయం మాత్రమే) రూల్ 8 (I)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ, శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, ఆదోని యొక్క అధీకృత అధికారియైన దిగువ సంతకందారు 31.08.2024 తేదీగల డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీతలు: 1) B. గౌహర్ సల్మా, భర్త B.A. అబ్దుల్ గఫార్, 2) B. మహమ్మద్ కమ్రాన్ తండ్రి B.Md. అబ్దుల్ గఫార్, ఇరువురి నివాసం: డి.నం.19/338, ఫరీద్ సాహెబ్ స్ట్రీట్, ఆదోని, గ్యారంటార్: B. ఖనీస్ ఫాతిమా భర్త లేటు B. అబ్దుల్ ఖాదర్, డి.నం.19/338, ఫరీద్ సాహెబ్ స్ట్రీట్, ఆదోని, Acct. No.: AHL: 200230041000178 వారిని నదరు నోటీసులో తెలిపిన విధంగా 31.08.2024 తేదీ వరకు మొత్తం రూ. 11,60,468/- (పదకొండు లక్షల అరవై వేల నాలుగు వందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) (31.08.2024 నుండి ఛార్జ్ చేయబడు/ చెల్లించబడు వడ్డీ మరియు ఇతర ఛార్జీలు)లను నదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా కోరారు. 01.11.2024 తేదీనాటికి రూ.11,79,025/- (పదకొండు లక్షల డెబ్బై తొమ్మిది వేల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే) డెబిట్ బ్యాలెన్స్‌గా ఉన్నాయి.

రుణగ్రహీత నదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, నదరు రూల్స్‌లోని రూల్‌తో చదువబడే నదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు 01 నవంబర్, 2024న వాస్తవ స్వాధీనం కాకుండా నామమాత్ర లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారని ముఖ్యంగా రుణగ్రహీతకు, గ్యారంటార్లకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

నదరు ఆస్తితో ఎలాంటి వ్యవహారములు జరుపరాదని మరియు నదరు ఆస్తితో జరిపే ఎలాంటి వ్యవహారములైనా రూ.11,79,025/- (పదకొండు లక్షల డెబ్బై తొమ్మిది వేల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే) (01.11.2024 నుండి ఛార్జ్ చేయబడు/ చెల్లించబడు వడ్డీ మరియు ఇతర ఛార్జీలు) మొత్తం కొరకు శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, ఆదోని వారి ఛార్జికి లోబడి ఉంటాయని ముఖ్యంగా రుణగ్రహీతను మరియు గ్యారంటార్‌ను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

షెడ్యూల్-సి :: ఆస్తి వివరణ - డాక్యుమెంట్ నం.11227 ఆఫ్ 2021
BMD కమ్రాన్ పేరున కలదు

కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు ఆదోని సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, ఆదోని RTC కాలనీ సమీపాన, ఉమ్మి రెసిడెన్సీ, మండిగిరి గ్రామపంచాయతీ, సర్వే నం.381 (పార్ట్), D.No.: 21/4/140/G6, ఫ్లాట్ నం.G6, ఇంటి ఆస్తి యావత్తు. సరిహద్దులు: సైట్ సరిహద్దులు: తూర్పు: ఈశ్వర్ గౌడ్ ఖాళీ స్థలం, పశ్చిమం: ఈశ్వర్ గౌడ్ ఖాళీ స్థలం, ఉత్తరం: మండిగిరి (గ్రా)లో సర్వే నం.380లోని 50 అ. రోడ్, దక్షిణం: మండిగిరిలో సర్వే నం.367 భూమి. ఫ్లాట్ నం. G6 గ్రౌండ్ ఫ్లోర్ సరిహద్దులు: తూర్పు: 6.6 వెడల్పు కారిడార్, పశ్చిమం: ఖాళీ, ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఖాళీ, తరువాత ఫ్లాట్ నం.G5.

తేది: 01.11.2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: ఆదోని శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్

శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్. నం.: 72

(APMACS చట్టం, 1995 క్రింద నమోదైనది) RBI లైసెన్స్ నం: UBD, AP, 1671 P
#XIII/172, 173, ఫ్లవర్ బజార్, ఆదోని - 518 301, కర్నూలు జిల్లా, ఆం.ప్ర.

స్వాధీనతా ప్రకటన (లాంఛనప్రాయం మాత్రమే) రూల్ 8 (I)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ, శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, ఆదోని యొక్క అధీకృత అధికారియైన దిగువ సంతకందారు 31.08.2024 తేదీగల డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీతలు: 1) B. గౌహర్ సల్మా భర్త B. అబ్దుల్ గఫార్, 2) B. అబ్దుల్ గఫార్ తండ్రి B. రాజ్ సాహెబ్, ఇరువురి నివాసం: డి.నం.2/543, పోస్టల్ కాలనీ, ఆదోని, Acct. No.: AHL: 200218510000476 వారిని నదరు నోటీసులో తెలిపిన విధంగా 31.08.2024 తేదీ వరకు మొత్తం రూ.10,27,514/- (పది లక్షల ఇరవై ఏడు వేల ఐదు వందల పద్నాలుగు రూపాయలు మాత్రమే) (31.08.2024 నుండి ఛార్జ్ చేయబడు/ చెల్లించబడు వడ్డీ మరియు ఇతర ఛార్జీలు)లను నదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా కోరారు. 01.11.2024 తేదీనాటికి రూ.10,17,198/- (పది లక్షల పదిహేడు వేల నూట తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే) డెబిట్ బ్యాలెన్స్‌గా ఉన్నాయి.

రుణగ్రహీత నదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, నదరు రూల్స్‌లోని రూల్‌తో చదువబడే నదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు 01 నవంబర్, 2024న వాస్తవ స్వాధీనం కాకుండా నామమాత్ర లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారని ముఖ్యంగా రుణగ్రహీతకు, గ్యారంటార్లకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

నదరు ఆస్తితో ఎలాంటి వ్యవహారములు జరుపరాదని మరియు నదరు ఆస్తితో జరిపే ఎలాంటి వ్యవహారములైనా రూ.10,17,198/- (పది లక్షల పదిహేడు వేల నూట తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే) (01.11.2024 నుండి ఛార్జ్ చేయబడు/ చెల్లించబడు వడ్డీ మరియు ఇతర ఛార్జీలు) మొత్తం కొరకు శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, ఆదోని వారి ఛార్జికి లోబడి ఉంటాయని ముఖ్యంగా రుణగ్రహీతను మరియు గ్యారంటార్‌ను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

షెడ్యూల్-సి :: ఆస్తి వివరణ - డాక్యుమెంట్ నం.6878 ఆఫ్ 2018
గౌహర్ సల్మా పేరున కలదు

కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు ఆదోని సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, ఆదోని, RTC బస్టాండ్ వెనుక, ఉమ్మి రెసిడెన్సీ, మండిగిరి గ్రామపంచాయతీ, సర్వే నం.381, ఫ్లాట్ నం.101 యావత్తు. సరిహద్దులు: సైట్ సరిహద్దులు: తూర్పు: ఈశ్వర్ గౌడ్ మరియు ఇతరులకు చెందిన భూమి, పశ్చిమం: ఈశ్వర్ గౌడ్ మరియు ఇతరులకు చెందిన భూమి, ఉత్తరం: సర్వే నం.380లో కేటాయించిన 50 అ. రోడ్, దక్షిణం: సర్వే నం.367 భూమి. ఫ్లాట్ నం.101 సరిహద్దులు: తూర్పు: ఖాళీ, పశ్చిమం: 6.6 వెడల్పు కారిడార్, ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఫ్లాట్ నం.102.

తేది: 01.11.2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: ఆదోని శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్